ఇద్దరు గంజాయి అమ్మకం దారుల అరెస్ట్

2.3 కేజీల గంజాయిని స్వాధీనం

బండ్లగూడ మార్చి 5. ఒరిస్సా కేంద్రంగా గంజాయిని తీసుకొచ్చి హైదరాబాదులో అమ్మకాలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. శంషాబాద్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన ప్రదీప్ కుమార్, గజన్ లాల్‌లు ఇద్దరు స్నేహితులు కొన్ని రోజులుగా కూలీ పనులు చేసిన వారు గంజాయి అమ్మకం వైపు మొగ్గు చూపారు. కాగా విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్‌సూపరింటెండెంట్ కృష్ణప్రియ ఆదేశాలతో అసిస్టెంట్ ఎక్సైజ్‌సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది ఫక్రుద్దీన్, మల్లేష్, నెహ్రూ, గణేష్, నిఖిల్, సాయి శంకర్‌లు ఆరంఘార్ చౌరస్తాలో తనిఖీలు నిర్వహించారు. గజన్ లాల్, ప్రదీప్ కుమార్‌లను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 2.3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని పోలీసులు విచారిస్తున్నారు.

భర్త వేధింపులతో భార్య ఆత్మహత్య

మల్కాజిగిరి, మార్చి 5: భర్త వేధింపులతో భార్య ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. వాణినగర్ కు చెందిన శ్రీరామ్ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. దీంతో బేగంపేట్ శ్యామ్ లాల్ కు చెందిన అప్పగల్లా సుగుణ కూతురు ఉషారాణితో సంవత్సరం క్రితం వివాహం జరిపించారు. దీంతో శ్రీరామ్ ఉద్యోగ నిమిత్తం అమెరికాకు వెళ్లిపోయాడు. కొన్ని నెలల తర్వాత ఉషారాణి అమెరికాలో ఉంటున్న భర్త వద్దకు వెళ్ళింది. కొన్ని రోజుల తర్వాత ఉషారాణి అమెరికా నుంచి వచ్చి వాణి నగర్‌లో ఉంటున్న అత్త మామ లతో కలిసి ఉంటుంది. సోమవారం రాత్రి ఉషారాణి భోజనం చేసి బెడ్ రూమ్‌కు వెళ్ళింది. మంగళవారం ఉదయం అయినా కోడలు బయటకి రాకపోవడంతో అత్త నిర్మల బెడ్ రూమ్ డోర్‌ను కొట్టింది. లోపలి నుంచి శబ్దం రాకపోవడంతో అత్తతో పాటు ఆమె సోదరుడు రమేష్‌వాచ్‌మెన్‌తో కలిసి డోర్‌ను పగులగొట్టి చూసేసరికి ఉషారాణి ఆత్మహత్య చేసుకుంది. అమెరికాలో ఉన్న ఉషారాణి భర్త శ్రీరామ్ ఉద్యోగం నెల రోజుల క్రిందట పోయింది. అప్పటి నుంచి భార్య ఉషారాణిని వీడియో కాల్స్‌తో భర్త మానసికంగా వేధించినట్లు సూసైడ్ నోట్లో రాసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

నిషేధిత ఈ సిగరెట్ల పట్టివేత

చార్మినార్, మార్చి 5: నిషేధిత ఈ సిగరెట్ అమ్మకాలను గుర్తించప్పుడు కాకుండా అమ్ముతున్న ఓ వ్యక్తిని సౌత్ ఈస్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. టాస్క్ ఫోర్స్ అదనపు డిసిపి అందే శ్రీనివాస్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. కాల పత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే వికారుద్దీన్ మహమ్మద్ (28) హుస్సేనీయాలం పోలీస్ స్టేషన్ కు చెందిన తన స్నేహితుడు లక్ష్ గోయల్ తో కలిసి నిషేధిత ఈ సిగరెట్ అమ్మకాలు కొనసాగిస్తున్నాడు. టాస్క్ ఫోర్స్ పోలీసులకు విశ్వాసనీయ సమాచారం మేరకు నిందితుని ఇంటిపై దాడి చేసి ఈ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఢిల్లీకి చెందిన రాహుల్ అనే వ్యక్తి నుండి కొరియర్ సర్వీస్ ద్వారా నిషేధిత సిగరెట్‌లను కొనుగోలు చేస్తున్నట్లు గుర్తించామని శ్రీనివాసరావు తెలిపారు. లక్ష్ గోయల్తోపాటు ఈ సిగరెట్లు సరఫరా చేసిన రాహుల్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితున్ని విచారణ నిమ్మిత్తం కాలపత్తర్ పోలీసులకు అప్పగించామని తెలిపారు. ఈ దాడుల్లో సౌత్-ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదాబాబు, ఎస్ఐ,ఎం. మధు, ఎస్‌కే కవియుద్దీన్, పి. సాయిరామ్, కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కారు ఢీ కొని గుర్తుతెలియని మహిళ మృతి

మన్సురాబాద్, మార్చి 5: కారు ఢీ కొట్టిన ఘటనలో గుర్తుతెలియని మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నాగోల్ ఫ్లైఓవర్ వద్ద ఓ గుర్తు తెలియని మహిళ(45) గురువారం రోడ్డుదాటుతుండగా ఉప్పల్ నుంచి ఎల్బీనగర్ వైపుకు వెళ్తున్న కారు మహిళను ఢీ కొట్టింది. ఈ సంఘటనలో మహిళకు తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. మహిళ మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతి చెందిన మహిళ పింక్ కలర్ బ్లౌజ్, గ్రీన్ కలర్ లైన్స్ కలిగిన తెల్లని చీర దరించి ఉంది. సంబం ధికులు ఎవరైనా ఉంటే నాగోల్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

బీర్ బాటిల్ తో కొట్టి.. బైక్ లాక్కుని..

యువకుల వీరంగం .. కేసు నమోదు

బంజారాహిల్స్, మార్చి 5 : స్నేహితులతో కలిసి శ్మశానవాటికలో కూర్చుని మద్యం తాగుతున్న వ్యక్తితో పాటు అతడి స్నేహితులు బీర్ బాటిళ్లతో కొట్టడంతో పాటు బైక్ లాక్కుని వీరంగం సృష్టించిన నిందితులపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఎస్ఆర్‌నగర్ లోని సాయితేజ మెన్స్ హాస్టల్‌లో నివాసం ఉంటున్న పెంటపాటి సాయి దుర్గా ప్రసన్నమూర్తి(32) అనే యువకుడు మొబైల్ సర్వీసింగ్ సెంటర్‌లో టెక్నీషియన్‌గా పనిచేస్తుంటాడు. ఈనెల 3న రాత్రి సమయంలో తన స్నేహితులు సురేష్, సైదులుతో కలిసి పంజాగుట్ట శ్మశానవాటికలో మద్యం సేవిస్తుండగా ప్రసన్నమూర్తి అక్కడకు వచ్చాడు. వారిలో ఓ వ్యక్తి సురేష్ తలపై బీర్ బాటిల్‌పై దాడి చేయడంతో పాటు ఫోన్లు లాక్కుని పగులగొట్టారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన సురేష్‌ను ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ప్రసన్నమూర్తి బుధవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఐటీ ఉద్యోగులే లక్ష్యంగా డ్రగ్స్ విక్రయాలు

ఎండిఎంఎ డ్రగ్స్ పట్టివేత.. నిందితుడి అరెస్ట్

సిటీబ్యూరో, మార్చి 5 (నమస్తే తెలంగాణ): ఐటీ ఉద్యోగులే లక్ష్యంగా నగరంలో డ్రగ్స్ విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తిని ఎస్‌టిఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 3.5లక్షల విలువచేసే 4.65గ్రాముల ఎండిఎంఎ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌టిఎఫ్ సిఐ నాగరాజు కథనం ప్రకారం...విజయవాడకు చెందిన పర్థినాటి నందకిశోర్(32) వృత్తిరీత్యా క్యాబ్ డ్రైవర్. తరచూ నగరం నుంచి బెంగుళూరుకు, బెంగుళూరు నుంచి నగరానికి ఐటీ ఉద్యోగులను చేరవేస్తుంటాడు. ఈ క్రమంలో కొందరు ఉద్యోగుల ద్వారా నందకిషోర్‌కు బెంగుళూరులోని నైజీరియన్‌లతో పరిచయం చేసుకుని డ్రగ్స్ దందా చేస్తున్నాడు. సమాచారం అందుకున్న ఆబ్కారీ ఎస్‌టిఎఫ్ సిఐ నాగరాజు తన బృందంతో కలిసి బుధవారం కేపీహెచ్‌బిలోని గోపాల్ నగర్ ప్రాంతంలో డ్రగ్స్ విక్రయిస్తున్న నందకిషోర్‌ను పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.3.5లక్షల విలువచేసే 4.65 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌తోపాటు కారు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. విచారణ నిమిత్తం కేసును బాలనగర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. డ్రగ్స్ పట్టుకున్న వారిలో సీఐ నాగరాజ, వికాస్, కాశీరావు, శశికిశోర్ ఉన్నారు.

ఎస్ఆర్‌నగర్‌లో ఇంటర్ పరీక్షలకు హాజరైన విద్యార్థినిలు

రూటు మార్చిన గంజాయి స్మగ్లర్లు

పోలీసులకు దొరకుండా కొత్త ఎత్తులు

రూ.1.25కోట్ల గంజాయి పట్టివేత

సిటీబ్యూరో, మార్చి 5 (నమస్తే తెలంగాణ): గంజాయి రవాణా కోసం స్మగ్లర్లు వేస్తున్న జిత్తులను ఆబ్కారీ పోలీసులు చిత్తు చేశారు. ఈ క్రమంలో ఎవరికీ అనుమానం రాకుండా సెప్టిక్ ట్యాంక్‌లో మురికి, చెత్తా చెదారం మధ్య రవాణా చేస్తున్న రూ.కోటి 25లక్షల విలువ చేసే 205గంజాయిని పట్టుకున్నారు. ఆబ్కారీ ఈడీ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. మహారాష్ట్ర సోలాపూర్ ప్రాంతానికి చెందిన దీపక్‌నాగ్‌నాథ్ గోయ్, భవాని వద్ద నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి వివిధ ప్రాంతాలకు స్మగ్లింగ్ చేస్తాడు. బుధవారం విశ్వసనీయ సమాచారం మేరకు డీటీఎఫ్ సీఐ దుబ్బాక శంకర్ తన బృందంతో కలిసి సెప్టిక్ ట్యాంకర్‌ను తనిఖీ చేశారు. ట్యాంకర్‌లో 80గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయని ఈడీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. దీంతో దీపక్‌నాగ్‌నాథ్‌తో పాటు భీమ్ సింగ్ జాదవ్‌లను అరెస్టు చేసి రిమాండ్ చేశారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు భవానీ కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పెద్ద ఎత్తున గంజాయిని పట్టుకున్న డీటీఎఎఫ్ సిఐ దుబ్బాక శంకర్, ఎస్ఐలు సతీష్,శ్రీనివాస్ రెడ్డి, హన్మంత్, కానిస్టేబుళ్లు అంజిరెడ్డి,అరుణజ్యోతి, ప్రభాకర్, శివకాంత్‌లను ఈడీ వి.బి.కమలాసన్ రెడ్డి, మెదక్ జిల్లా డిప్యూటి కమిషనర్ జె.హరికిషన్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి , ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.నవీన్ చంద్ర అభినందించారు.

జలమండలి ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

సిటీబ్యూరో, మార్చి 5 (నమస్తే తెలంగాణ) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జలమండలి ఉద్యోగులకు బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రి, జలమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎండీ అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో బుధవారం ఈ శిబిరం జరిగింది. ఇందులో 100 మందికి పైగా మహిళా ఉద్యోగులు పరీక్షలు చేయించుకున్నారు. బీపీ, షుగర్, ఈసీజీ, కంటి చూపు, దంత తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఆసుపత్రి వైద్యురాలు డా.ఎం. మాధవి, ఫైనాన్స్ సీజీఎం కేదారేశ్వరి, జలమండలి ఉమెన్స్ మినిస్టీరియల్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు శైలజ, జనరల్ సెక్రటరీ బిల్కిస్ బాను, బోర్డు మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ సంబంధం.. మహిళకు దేహశుద్ధి

హయత్ నగర్, మార్చి 5: భర్తతో మరో మహిళ అక్రమ సంబంధం పెట్టుకుందని ఆ మహిళకు భార్య దేహశుద్ధి చేసింది. భర్తతోపాటు మహిళను రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్నప్పటికీ ఘటన స్థలం నుంచి భర్త పారిపోయాడు. ఈ సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఎల్బీనగర్‌కు చెందిన కొత్తపల్లి శ్వేత, ప్రశాంత్ దంపతులకు ఇద్దరు పిల్లలు. వీరికి 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. శ్వేత తండ్రి చనిపోవడంతో ఆమెకు తండ్రి చేసే ఉద్యోగం కారుణ్య నియామకం ద్వారా వచ్చింది. మంచిగా సాగుతున్న సంసారంలో ప్రశాంత్, పెద్ద అంబర్ పేటలోని లక్ష్మారెడ్డి పాలెంలో ఉంటున్న ఓ ప్రైవేట్ టీచర్ తో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. కొంతకాలంగా ప్రశాంతును గమనిస్తూ వచ్చిన శ్వేత ఒకే ఇంట్లో ప్రశాంత్, మహిళతో ఉండడాన్ని గమనించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. భర్త పారిపోగా అక్రమ సంబంధం పెట్టుకున్న మహిళను చితకబాధింది. అనంతరం మహిళా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ సుధీర్ బాబు

అవగాహనతోనే సైబర్ నేరాల కట్టడి

రాచకొండ సీపీ సుధీర్ బాబు

సిటీబ్యూరో, మార్చి 5 (నమస్తే తెలంగాణ) : అవగాహనతోనే సైబర్ నేరాలను అరికట్టవచ్చని రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు.రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన పెంచేందుకు రాచకొండ కమిషనరేట్ సామాజిక మాధ్యమ అకౌంట్ల ద్వారా అవగాహన కల్పించడంతో పాటు పలు వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా బుధవారం సైబర్ అవేర్నెస్ డే సందర్భంగా అంతర్జాల మోసాలు మరియు ఇతర సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడం కోసం పలు అంశాల మీద రాచకొండ కమిషనరేట్ రూపొందించిన ప్రత్యేక వీడియోలను కమిషనర్ సుధీర్ బాబు విడుదల చేశారు. సైబర్ నేరాలపై ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నంబర్ 1930 ను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సీపీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, సైబర్ క్రైమ్ డీసీపీ నాగలక్ష్మి, అదనపు డీసీపీ అడ్మిన్ శివ కుమార్, ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, సీసీ ఆర్బి ఎసిపి రమేష్‌తదితరులు పాల్గొన్నారు.

నకిలీ యాపిల్ సంస్థ ఉత్పత్తుల విక్రయం

ఇద్దరు వ్యక్తులపై చీటింగ్ కేసు

బంజారాహిల్స్, మార్చి 5: యాపిల్ సంస్థకు చెందిన ఐ పాడ్స్ అంటూ నకిలీ వస్తువులను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై జూబ్లీహిల్స్ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ రోడ్ లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ బస్ స్టాప్ వద్ద ఇద్దరు వ్యక్తులు ఆపిల్ ఐ ప్యాడ్స్ విక్రయిస్తున్నారంటూ ఫిర్యాదులు అందుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. ఓల్డ్ బోయిన్‌పల్లిలో నివాసం ఉంటున్న యూపీకి చెందిన శివరామ్ కుమార్(26), రాఘవేంద్రకుమార్(45) అనే వ్యక్తులను అదుపులోకి తీసుకుని సోదాలు నిర్వహించగా 37 నకిలీ ఐ పాడ్స్, 2 నకిలీ ఐ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. రూ.500కు కొనుగోలు చేసి రూ.1000 నుంచి రూ.1200వందలకు ఇవి ఒరిజినల్ అని నమ్మించి అంటగడుతున్నట్లు గుర్తించిన పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆబ్కారీ సిఐ ఏడుకొండులుకు నగదు పురస్కారం

సిటీబ్యూరో, మార్చి 5 (నమస్తే తెలంగాణ): ఆబ్కారీ శాఖలో వృత్తిపరంగా తన ప్రతిభ కనబరుస్తూనే మరోపక్క, నిరుద్యోగుల కోసం ఉచితంగా కోచింగ్ ఇవ్వడమే కాకుండా సామాజిక బాధ్యతగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్న డిస్టలరీస్ ఎక్సైజ్ సిఐ ఏడుకొండలును ఆబ్కారీ ఈడీ వి.బి.కమలాసన్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా బుధవారం నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఈడీ ఏడుకొండలుకు నగదు పురస్కారం అందచేసి, ఘనంగా సన్మానించారు.

బैंक ऑफ महाराष्ट्र
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
भारत सरकार का उद्यम
एक परिवार एक बैंक

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

జోనల్ కార్యాలయం: ఇం.నెం. 4-3-448 నుండి 460 & 465 నుండి 468, మొదటి అంతస్తు, వినూత్న పిట్టీస్ మెజెస్టీ, గోపాల్ బాగ్, బ్యాంక్ స్ట్రీట్ దగ్గర, కోఠి, హైదరాబాద్.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ ఆ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, సెక్యూర్డ్ క్రెడిటార్** యొక్క అధీకృత అధికారిచే **నిర్మాణాత్మక/భౌతిక/లాంఛనప్రాయ** స్వాధీనం చేసుకున్నవి దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు) నుండి **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర,** సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న బకాయి మొత్తం + దానిపై వర్తించని వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు రాబట్టుకొనుట కొరకు **''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన **21-03-2025**న విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

క్ర.సం.	రుణగ్రహీత మరియు హామీదారు పేరు	బకాయి మొత్తం
1	1) **మెసర్స్ నవజీవన్ ఎంటర్‌ప్రైజెస్,** డి.నెం.8-2-109, చెరువు సమీపాన, కర్మాన్‌ఘాట్, సరూర్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500079. 2) **మెసర్స్ నవజీవన్ ఎంటర్‌ప్రైజెస్,** ఇం.నెం.4-102/1, ప్లాట్ నెం.6, ఇన్జాపూర్, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి, తెలంగాణ-500070. 3) **శ్రీ కిషోర్ కుమార్ చౌదరి, యజమాని,** 7-3-70, బైరమల్‌గూడ, సాగర్ రింగ్ రోడ్, సరూర్‌నగర్, హైదరాబాద్-500079. 4) **శ్రీ కిషోర్ కుమార్ చౌదరి,** ప్లాట్ నెం.209, 2వ అంతస్తు, ఆధిష్ట పెవిలియన్, MMS హాస్పిటల్ మరియు అక్షర స్కూల్ దగ్గర, మల్లికార్జున్ నగర్, సాగర్ రింగ్ రోడ్, హైదరాబాద్-500079. 5) **శ్రీ జయంతి పటేల్ (హామీదారు),** 7-3-70, బైరమల్‌గూడ, సాగర్ రింగ్ రోడ్, సరూర్‌నగర్, హైదరాబాద్-500079. 6) **శ్రీ జయంతి పటేల్ (హామీదారు),** ఇం.నెం.4-102/1, ప్లాట్ నెం.6, ఇన్జాపూర్, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి, తెలంగాణ-500070.	**రూ. 1,04,99,898/-** (ఒక్క కోటి నాలుగు లక్షల తొంబై తొమ్మిది వేల ఎనిమిది వందల తొంబై ఎనిమిది రూపాయలు మాత్రమే) + దానిపై వర్తించని వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు
	స్థిరాస్తి వివరణ: శ్రీ కిషోర్ కుమార్ చౌదరి మరియు శ్రీ జయంతి పటేల్‌కి చెందిన ఇన్జాపూర్, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ వద్ద గల సర్వే నెం.154, 237, 238 మరియు 239లో 2187 చ.అ. ప్లింత్ ఏరియా గల 267 చ.గజాలు విస్తీర్ణం, ప్లాట్ నెం.6లో నెం.4-102/1 కలిగిన ఇల్లు యావత్తు, **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నె.5, దక్షిణం: ప్లాట్ నెం.7, తూర్పు: 30 అ.వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం.13.	
	రిజర్వు ధర: రూ. 64,60,000/-	**బయానా (EMD): రూ. 6,46,000**
2	1) **మెసర్స్ బెనెక్స్ ఇండస్ట్రీస్,** ప్లాట్ నెం.40 మరియు 41, ఫేజ్ IV, IDA చెర్లపల్లి, మేడ్చల్ మల్కాజ్గిరి, హైదరాబాద్-501301. 2) **మెసర్స్ బెనెక్స్ ఇండస్ట్రీస్,** నమోదిత కార్యాలయం: డి.నెం.8-3-222/1/1/సి, మధురా నగర్, యూసుఫ్‌గూడ, మెయిన్ రోడ్, హైదరాబాద్-500038. 3) **శ్రీ సురేష్ పంచరియా,** ఇం.నెం.8-3-678/42/ఇ/6, 7, 8/ఎ, ఫ్లాట్ నెం.413, మైహోమ్ అపార్ట్‌మెంట్స్, నవోదయ కాలనీ, ఎల్లారెడ్డి గూడ, హైదరాబాద్-500073. 4) **శ్రీ యేసువర్ధన్ దేశాయి,** 17-2-314/1/ఎ/1, ప్లాట్ నెం.1, కుర్మన్‌గూడ, సైదాబాద్, హైదరాబాద్-500059.	**రూ. 3,56,54,232/- (మూడు కోట్ల యాభై ఆరు లక్షల యాభై నాలుగు వేల రెండు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)** + దానిపై వర్తించని వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు
	స్థిరాస్తి వివరణ: కుర్మగూడ, సైదాబాద్, హైదరాబాద్-500059 వద్ద గల, ఇం.నెం.17-2-314/1/ఎ/1 కలిగిన, సర్వే నెం.89లో (భూమి ఏరియా) 233.33 చ.గజాలు విస్తీర్ణం ప్లాట్ నెం.1 వద్ద గల గ్రౌండ్, మొదటి, రెండవ మరియు మూడవ అంతస్తులు కలిగిన భూమి/ ఇల్లు యావత్తు, **సరిహద్దులు:** ఉత్తరం: 20' వెడల్పు రోడ్, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: పొరుగువారి భూమి, దక్షిణం: పొరుగువారి భూమి.	
	రిజర్వు ధర: రూ. 1,56,00,000/-	**బయానా (EMD): రూ. 15,60,000/-**
3	1) **మెసర్స్ తేజస్వి టెక్నో ఫ్యాబ్ ఇండస్ట్రీస్,** ప్రాతినిధ్యం వహిస్తున్న దాని భాగస్వాములు శ్రీ పొట్లూరి సుబ్రహ్మణ్యేశ్వర రావు మరియు శ్రీ మాగం జవహర్ బాబు, ప్లాట్ నెం.206/1, ఫేజ్ II, IDA, చెర్లపల్లి, హైదరాబాద్, తెలంగాణ-500051, 2) **శ్రీ పొట్లూరి సుబ్రహ్మణ్యేశ్వర రావు,** మెసర్స్ తేజస్వి టెక్నో ఫ్యాబ్ ఇండస్ట్రీస్ భాగస్వామి, ఇం.నెం.1-241/269 మరియు 270, భవాని నగర్, కాప్రా, ECIL పోస్ట్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500062. 3) **శ్రీ మాగం జవహర్ బాబు,** మెసర్స్ తేజస్వి టెక్నో ఫ్యాబ్ ఇండస్ట్రీస్ భాగస్వామి, ఇం.నెం.1-241/208, రోడ్ నెం.6ఎన్, భవాని నగర్, ECIL పోస్ట్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500062. 4) **శ్రీ పి.మనోజ్ కుమార్** (హామీదారు) తండ్రి పి. సుబ్రహ్మణ్యేశ్వర రావు, నివాసం: ఇం.నెం.1-241/269 మరియు 270, భవాని నగర్, కాప్రా, ECIL, హైదరాబాద్-500062. 5) **శ్రీమతి పి.లక్ష్మి తేజస్విని** (హామీదారు) తండ్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యేశ్వర రావు, నివాసం: ఇం.నెం.1-241/269 మరియు 270, భవాని నగర్, కాప్రా, ECIL, హైదరాబాద్-500062.	25.05.2022 నాటికి రూ. **6,41,55,207/- (ఆరు కోట్ల నలభై ఒక్క లక్షల యాభై ఐదు వేల రెండు వందల ఏడు రూపాయలు మాత్రమే)** మరియు 23.05.2022 నుండి దానిపై వర్తించని వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు
	స్థిరాస్తి వివరణ: ప్లాట్ నెం.206/1, సర్వే నెం.257 పార్ట్, ఫేజ్-II, IDA, చెర్లపల్లి గ్రామం, కాప్రా మండలం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, తెలంగాణ-500051 వద్ద గల ఆస్తులు యావత్తు, ప్లాట్ విస్తీర్ణం 2325 చ.గజాలు మరియు గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, మరియు పెంట్ హౌస్‌తో బిల్టప్ ఏరియా, విస్తీర్ణం ఎసిసి షెడ్-12292 చ.అ. ఆఫీస్ రూం GF- 1492 చ.అ. మరియు FF- 1492 చ.అ., పెంట్ హౌస్-746 చ.అ. బ్యాటరి రూమ్ GF 770 చ.అ., FF 770 చ.అ. లేబర్ బిల్డింగ్ GF 324 చ.అ. మరియు FF 324 చ.అ. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నె.203/9, దక్షిణం: 40'వెడల్పు బిటి రోడ్, తూర్పు: 40'వెడల్పు బిటి రోడ్, పడమర: ప్లాట్ నెం.206/2.	
	రిజర్వు ధర: రూ. 6,00,00,000/-	**బయానా (EMD): రూ. 60,00,000/-**
4	**M/s నీర ఇంటర్నేషనల్, ప్రొప్రయిటర్: శ్రీ రతన్ పిల్లాయ్** ఇం.నం.8-2-598/A/9/1, ASCI కాలనీ, రోడ్ నం. 10, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500035. 2. **శ్రీ రతన్ పిల్లాయ్,** ఇం.నం. 8-2-686/7/7/C, శ్రీ లక్ష్మీ నిలయం, రోడ్ నం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500034	**రూ. 4,45,68,832/- (నాలుగు కోట్ల నలభై ఐదు లక్షల అరవై ఎనిమిది వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)** + దానిపై వర్తించని వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు
	స్థిరాస్తి వివరణ: హైదరాబాద్, నల్లకుంట వద్ద గల రాయల్ విల్లాగా పిలువబడే MCH నం. 2-1-461, 2-1-462, 2-1-462/2, 2-1-463 కలిగిన ఆవరణలో కామన్ ఏరియాలు, బాల్కనీలు మరియు కార్ పార్కింగ్‌తో సహా 3115 చ. అ.విస్తీర్ణం, 1వ అంతస్తు, ఫ్లాట్ నం. F1వద్ద గల వాణిజ్య స్థిరాస్తి మొత్తం. **వాణిజ్య ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: స్టైయిర్ కేస్ మరియు ప్యాసేజ్, పడమర: ఖాళీ. **మొత్తం భూమి సరిహద్దులు:** ఉత్తరం: శ్రీ యాదవ్ ఇల్లు, దక్షిణం: శ్రీ అర్జున్ రావు ఇల్లు, తూర్పు: శ్రీ ఇ.వి. అశోక్ రావు ఇల్లు, పడమర: ఉస్మానియా యూనివర్సిటీ రోడ్	
	**రిజర్వు ధర: రూ. 1,